# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 1 | జూన్ | 2025 | పేజీలు: 5




ఇటీవలే ప్రధాన మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా ను శనివారం మంచిర్యాల IDOCలో ఇంచార్జి మంత్రి సీతక్క శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## బావిలో భల్లూకం

- ఎలుగుబంటికి ఎంత కష్టం ఎంత కష్టం చివరకి సురక్షితం
- మంచినీళ్ల కోసం వచ్చి బావిలో పడ్డ భల్లూకం
- అరుపులు విన్న పంట చేనుల రైతులు
- అటవీ అధికారులకు సమాచారం
- అటవీ శాఖ రెస్క్యూ ఆపరేషన్
- ఎఫ్ ఆర్ వో ముందు చూపుతో
- సురక్షితంగా బయటకి
- అన్ని శాఖల సమన్వయం
- అందర్నీ అప్రమత్తం చేసిన అటవీ అధికారి
- సిబ్బందికి సంఘటనపై పలు సూచనలు
- ప్రజల సమయమనం చాలా గొప్పది
- అటవీ శాఖకు అభినందనలు
- తెలిపిన ప్రజలు

5



### అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు

# చేరువయ్యేలా కృషి చేయాలి



**ఇంటి ఆడబిడ్డలా గుమ్మడి జిల్లాకు సేవ చేస్తా**

**ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**

ఆదిలాబాద్ బ్యూరో మే 31, (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షే మ పథకాలు ప్రజలకు చేరువ య్యేలా ప్రతి ఒక్కరు కృషి చే యాలని, తాను ఒక ఇంటి ఆ డ బిడ్డలా ఉమ్మడి జిల్లాకు సే వ చేస్తానని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి ధన సరి అనసూయ (సీతక్క) స్ప ష్టం చేశారు. ఉమ్మడి అదిలా బాద్ జిల్లా స్థాయి సమావేశం శనివారం మంచిర్యాల లోని ఐడిఓసి లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాక సందర్భంగా పూల మొక్క అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం మంత్రి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సమావేశం లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కుమ్రంభీం ఆసి ఫాబాద్ కలేక్టర్ వెంకటేష్ దోత్రే,

..మిగతా 4లో

### సంస్థ ప్రగతిలో ఉద్యోగ సంఘాలు

# భాగస్వామ్యులు కావాలి

**సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్**



5

### అమాయకులను మోసం చేసే

# భూ రాక్షసులపై పంజా

- జిల్లాలో ఇప్పటివరకు 10 కేసు లు నమోదు, 9 మంది రిమాండ్
- ప్రజలను మోసగించి, బెదిరింపు లకు పాల్పడి, చట్టంలో ఉ న్న లొసుగులను వాడుకొని నే రాలకు పాల్పడుతున్న కొందరు వ్యక్తులు
- ప్రజల ఫిర్యాదులతో సరికొత్త మోసాలు బయటకు వస్తున్న వైనం
- మోసం చేసే ప్రతి ఒక్కరి పై చట్టప్రకారం కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



5



## నూతన తహసిల్దార్‌కు సన్మానం

**లక్ష్మణ చాంద, మే 31 (ప్రజా జ్యోతి)** తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సరిత ను శనివారం రోజున తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జహీరుద్దీన్ కలిసి తహసిల్దార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూన పోశెట్టి, మోహన్ ఉన్నారు.



## నూతన ఎస్సైని కలిసిన మండల బీజేపీ నాయకులు

**లక్ష్మణ చాంద, మే 31 (ప్రజా జ్యోతి)** మండలంలోని పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై జి. శ్రీనివాస్ ను మండల బీజేపీ నాయకులు శనివారం రోజున కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, తాజా మాజీ మండల అధ్యక్షులు అడ్వాల రమేష్, పోశెట్టి తదితరులు ఉన్నారు.




## ఎరువుల షాపులలో పోలీస్ రెవెన్యూ వ్యవసాయ శాఖల తనిఖీలు

**లక్ష్మణ చాంద, మే 31 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని కనకాపూర్ గ్రామంలోని ఎరువుల దుకాణాల్లో శనివారం రోజున నిర్మల్ జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు తహసిల్దార్, పోలీసు అధికారులు, వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్ తదితర రికార్డులను తనిఖీ చేశారు. షాపులో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్స్ ను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగు మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు లైసెన్సు కలిగిన షాపులలోనే ఎరువులను విత్తనాలను, కొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, సి ఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, ఏవో వసంత్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయన ఆపదలో ఆదుకునే నేస్తం

**మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం**
**అతడే చట్ల ఉమేష్**
**మేకల కాపరి మేకను కాపాడే ప్రయత్నంలో బావిలో చిక్కుకొని**
**ప్రమాద విషయం తెలుసుకొని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి**
**వ్యక్తిని కాపాడుటలో తన వంతుగా శాయ శక్తుల కృషి**
**వ్యక్తిని సురక్షితంగా బయటకి తెచ్చుటలో ప్రముఖ పాత్ర**
**ఆయన సేవను కొనియాడిన జనాలు**
**అన్నింట ముందు అందర్నీ ఆదుకునే ఆపద్బాంధవుడు**
**చట్ల ఉమేష్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత వ్యక్తి**
**బోథ్ పట్టణవాసులు**



**బోథ్, మే 31 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వెనకాల గల పంట చేనులో 60 ఫీట్ల లోతులో పురాతన బావి ఉంది. ఈ క్రమంలోనే అదే మండల కేంద్రానికి చెందిన రాథోడ్ మారుతి అనే వ్యక్తి కటికే రాముకు చెందిన మేకలను తోలే పనిలో ఉన్నాడు. మేకల కాపరిగా అతని వద్ద పనిచేస్తున్నాడు. ఇదే క్రమంలో ఎప్పటి మాదిరిగానే ప్రతిరోజు మేకలను మేపడానికి స్టేషన్ వెనకాల ఉన్న పంట పొలాలలోకి తీసుకెళ్లాడు. అనుకోకుండా అందులోని ఒక మేక బావిలో పడిపోయి ఉండడాన్ని గమనించాడు. దీంతో తన వెంట ఉన్న సహచరుని సహాయంతో తాడుతో బావిలోకి దిగి మేకను కాపాడి తాను అందులోనే బయటకు రాలేక ఉండిపోయాడు. తన తోటి కాపరి ఈ విషయాన్ని అక్కడే అందుబాటులో ఉన్న సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే తాను స్పందించి ప్రమాదంలో చిక్కుకున్న చోటుకు వెళ్లి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంతేకాకుండా అధికారులకు సమాచారం అందించి అప్రమత్తం చేశారు. ఈ క్రమంలోనే విషయం సోషల్ మీడియాలో తిలకించిన కొంతమంది యువకులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. అలాగే యువకులు అధికారులు శాయ శక్తుల కష్టపడి బావిలో నుండి వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. దీంతో జనాలు ఉమేష్ చూపిన చొరవ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రక్షించబడ్డ వ్యక్తి ప్రత్యేకంగా ఉమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

### వరంగల్లో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సదస్సుకు

# బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**నార్నూర్ మే 31(ప్రజా జ్యోతి)** భారత పౌర పురస్కారమైన పద్మశ్రీ కృష్ణ మాదిగ అవార్డుని స్వీకరించి ఢిల్లీ నుండి వరంగల్ స్టేషన్ చేరుకుంటున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిరి స్వాగతం పలకడానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెల్లి నవీన్ మాదిగ పిలుపునిచ్చారు వరంగల్ బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ నార్నూర్ మండల అధ్యక్షులు శనిగారపు నారాయణ ప్రధాన కార్యదర్శి చిప్పకుర్తి విజయ్ వెంకటేష్ తదితరులు





## ఆటో బోల్తా పడి ఓ బాలుడి మృతి

**సిరికొండ మే 31, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి పరిధిలో ఉన్న దస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అనంతపూర్ గ్రామ సమీపంలో ఓ ఆటో బోల్తా పడి ఓ బాలు డు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇచ్చోడ మం డలంలోని గుండాల గ్రామపం చాయతీకి చెందిన షేక్ సుహన్ ( 14 ) బాలుడు తన మామ వాళ్ళ ఇంట్లో గత నాలుగు సం వత్సరాల నుండి చదువుకుం టూ ఇక్కడే ఉంటున్నాడు. అ యితె వేసవి సెలవుల సంద ర్భంగా శనివారం ఉదయం దా దాపు 8 గంటల ప్రాంతంలో త న మామతో కలిసి సిరికొండ మండలంలో ఉన్న పోచంపల్లి గ్రామానికి ఆటోలో కిరాణా సా మాగ్రి విక్రయించడానికి తన వెంట తీసుకొని వెళ్ళాడు. తిరి గి వచ్చేటప్పుడు అనంతపూర్ మూల మలుపు వద్ద ఆటో ఒ క్క సారిగా రోడ్డు పై నుండి ప క్కన గోతిలో బోల్తా పడింది. దీంతో షేక్ సుహాన్ (14)మృతి చెందాడని ఆ బాలుని తల్లితం డ్రులు ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేర కు ఎస్సై కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు

**లక్ష్మణ చాంద, మే 31 (ప్రజా జ్యోతి)** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సరిత ను మండల బీజేపీ నాయకులు శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, మండల తాజా మాజీ అధ్యక్షులు అడ్వాల రమేష్, మాజీ సర్పంచులు రాంరెడ్డి, జీవన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పోశెట్టి, లక్ష్మణ్, తిప్పని రాజేశ్వర్లు పాల్గొన్నారు.





## విత్తన దుకాణాలపై రెవెన్యూ అదికారుల తనిఖీలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే31 ,( ప్రజాజ్యోతి ).** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలతో, నకిలీ విత్తనాల కట్టడిలో భాగంగా అన్ని ఫర్టిలైజర్ దుకాణాలలో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు విస్తృత సోదాలు నిర్వహిస్తున్నాయి. అన్ని మండలాలలో విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలను అమ్మవద్దని దుకాణుల యజమానులను ఆదేశిస్తున్నారు. నకిలీ విత్తనాలను అమ్మే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.



## తహసిల్దార్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

**లక్ష్మణ చాంద, మే 31 (ప్రజా జ్యోతి)** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సరితను శనివారం రోజున రేషన్ షాపు డీలర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంగం అధ్యక్షులు కూన పోశెట్టి, ఉపాధ్యక్షులు రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, రాజా గౌడ్, మోహన్, సాయికుమార్, మేరీ, గాండ్ల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని
# కాపాడుకుంటూ ఉండాలి





**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**సంఘ విద్రోహ శక్తులతో సుదీ ర్ఘకాలం పోరాడి పదవి విరమణ పొందిన ఇద్దరు ఏఆర్ఎస్ఐ లు**

**దాదాపు 42 సం"లు పోలీసు వ్యవస్థకు సేవలందించిన ఇరు వురు అధికారులు**

**కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా,పూల మాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించిన జిల్లా ఎస్పీ**

**చేసిన సేవలను మెచ్చి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇద్దరు అధికారులకు సేవా పథకాలనుఅం దజేసింది**

**ఆదిలాబాద్ బ్యూరో మే 31, (ప్రజా జ్యోతి)** పదవీ విరమణ పొందిన పోలీ సు అధికారులు అనంతరం ప్ర శాంత వాతావరణంలో ఆరో గ్యాన్ని కాపాడు కుంటూ ఉం డాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ సూచించారు.ఆదిలా బాద్ జిల్లా ప్రశాంత వాతావ రణంలో కొనసాగడానికి ఒక ప్పటి జిల్లా పోలీసు యంత్రాం గం ఎంతగానో సేవ లందించిం దని, అందులో భాగంగానే నే డు జిల్లాలో ప్రశాంత వాతా వ రణం నెలకొందని అన్నారు. జి ల్లా పోలీసు వ్యవస్థలో 42 సం వత్సరముల పాటు సుదీర్ఘ కా లంగా సేవలందించి జిల్లాలో సంఘ విద్రోహ శక్తులతో పోరా డి జిల్లా ప్రజలకు శాంతి, భద్ర త, రక్షణలో తన వంతు పాత్ర పోషించిన ఇద్దరు ఏఆర్ఎస్ఐ లు పదవి విరమణ పొందుతు న్న సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు ముఖ్య కా ర్యాలయా నికి కుటుంబ సభ్యులతో ఆ హ్వానించి పదవి విరమణ పొం దుతున్న అధికారులను శాలు వా పూలమాలలతో సత్కరిం చి బహుమతి ప్రధానం చేసి అ భినందించారు. పదవి విరమ ణ పొందుతున్న అధికారులు పి భీమ్ రావు, ఎఆర్ఎస్ఐ, జె గౌరయ్య ఎ ఆర్ ఎస్ ఐ ల ను ఈ సందర్భంగా అభినందించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల తో ఆరోగ్యం కాపాడుకుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలని తెలిపారు. జిల్లా ప్రశాంత వా తావరణంలో కొనసాగడానికి ఒకప్పటి మీలాంటి పోలీసు అ ధికారులు చేసిన కృషి మరువ లేనిదని తెలిపారు. దాదాపు 42 సంవత్సరముల పాటు పో లీసు వ్యవస్థకు సేవలందించి ఈరోజు పదవి విరమణ పొం దుతున్న అధికారులను జిల్లా ఎస్పీ చేసిన సేవలను కొనియా డి, వారి ని అభినందించారు.

**పదవి విరమణ పొదుతున్న అధికారుల వివరాలు**

పి భీమ్ రావు, ఏ ఆర్ ఎస్ ఐ, జిల్లా పోలీస్ సాయుధ కార్యా లయం. స్వగ్రామం దేవాపూర్ గ్రామం ఇంద్రవెల్లి మండలం. ఏఆర్ఎస్ఐ భీమ్ రావు 1983 సంవత్సరంలో పోలీసు కాని స్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవ స్థలో అడుగుపెట్టి, 2003 సం వత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2020 సంవత్సరంలో ఏ ఆర్ ఎస్సైగా పదోన్నతి పొంద డం జరిగిందని అన్నారు. సర్వీ సులో దాదాపు 25 సంవత్సర ముల పాటు సంఘవిద్ర శక్తుల తో పోరాడి జిల్లా పోలీసు యం త్రంగానికి ఎనలేని సేవలందిం చి శనివారం పదవీ విరమణ పొందారని అన్నారు. జిల్లా పో లీసు సాయుధ దళంలో ఎక్కు వ కాలం సేవలందించిన కార ణంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిం చి సేవ పథకము, కఠిన సేవా పథకాలను అందించి గౌరవిం చిందని అన్నారు. జె గౌరయ్య, ఏ ఆర్ ఎస్ ఐ, జిల్లా పోలీసు సాయుధ కార్యాలయం. ఉ ట్నూర్ మండలం కొత్తగూడ గ్రామానికి చెందినవారు. 1983 సంవత్సరంలో పోలీసు వ్యవ స్థలో కి కానిస్టేబుల్ గా అడుగు పెట్టి, 2012 సంవత్సరంలో హె డ్ కానిస్టేబుల్ గా, 2018 సంవ త్సరంలో ఏ ఆర్ ఎస్సైగా పదో న్నతి పొందడం జరిగిందని అ న్నారు. ఎక్కువ కాలం బెల్లంప ల్లి హెడ్ క్వార్టర్స్ లో వివిధ అ వుట్ పోస్టులలో సంఘ విద్రో హశక్తులతో పోరాటడానికి ని రంతరంగా కృషి చేశారు. సేవ లకు మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సేవా పథకా న్ని ప్రకటించి గౌరవించింది. గౌ రయ్య గత 42 సంవత్సరము లుగా పోలీసు వ్యవస్థకు సేవ లందించి శనివారం పదవీ విర మణ పొందడం జరుగుతుంది. ఈ పదవి విరమణ కార్యక్రమం లో సిసి కొండరాజు, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ డి వెంకటి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షు డు పెంచాల వెంకటేశ్వర్లు, ప్ర జా ఫిర్యాదుల విభాగాధికారి ని జైస్వాల్ కవిత, సిబ్బంది కు టుంబ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల కట్టడికి పటిష్ట చర్యలు

**వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తాం**

**కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే31 ,( ప్రజాజ్యోతి ).** జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల కట్టడిలో భాగంగా అన్ని ఫర్టిలైజర్ దుకాణాలలో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి చట్టాన్ని ప్రయోగిస్తామని అన్నారు. జిల్లాలో అన్ని పంటలకు సంబంధించి సరిపడినన్ని విత్తనాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులు ఎవరు అనధికార వ్యక్తుల వద్ద విత్తనాలను కొనవద్దని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని మండలాల్లో ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులన్నీ అధికారులంతా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని పారిశుధ్య, తదితర పనులన్నీ పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లాలో



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని, మిగిలిన దాన్యం కొనుగోలు ప్రక్రియను అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.




## ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం

**బోథ్, మే 31 (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలంలోని కోకస్ మన్నూర్ గ్రామంలో శనివారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,లు గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చదువు యొక్కప్రాముఖ్యతను ప్రజలకు తెలియజెప్పారు. అలాగేఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడిలోనే పిల్లలనుచేర్పించాలని కోరారు. ముఖ్యంగా చదువుల ఒడి సర్కారు..బడి అని ప్రతి సబ్జెక్టులో అన్ని అర్హతలు ఉన్న నిష్ణాతులైనఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. అంతేకాకుండాగ్రామంలోని యువత యువజన సంఘాలతో సమావేశమైవిద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలనుఅధిరోహించడానికి ప్రాథమిక మెట్టు ప్రభుత్వ పాఠశాలఅని చదువే అన్నింటికీ పరిష్కారం చూపుతోందని సర్కారుబడిలో ప్రతి ఒక్కరిని పంపించాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు విజయలక్ష్మి గారు ఉపాధ్యాయులు మల్లేష్ , రవికాంత్ రెడ్డి గ్రామ యువకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలి

**రామకృష్ణాపూర్, మే 31, (ప్రజాజ్యోతి):** సీఎంపీఎఫ్ ద్వారా పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సకాలంలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేయని సంధర్భంలో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ జనవరి నెల నుండి నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం విదిగా జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేయడం పరిపాటిగా పాటించాలని సూచించిన ఆయన సీఎంపీఎఫ్ వారు పెన్షనపంపిణీ బాధ్యత ఎస్బీఐ దన్బాద్ వారికి అప్పగించినట్లు తెలిపారు. 2023 సంవత్సరం నుండి దేశ వాప్తంగా సీఎంపీఎఫ్ పెన్షన్ పంపిణీ ఎస్బీఐ చేపట్టగా ఇటీవల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేకపోవడం, సరైన సమాచారం లేకుండా ఇవ్వడం మూలంగా చాలా మంది పెన్షన్ పొందలేకపోతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నవంబర్ నెలలో తమకు సంబందించిన జీవన్ ప్రమాన్ సర్టిఫికేట్ ఆన్లైన్ లేదా మీ సేవా సెంటర్లో అప్లై చేసి సంబంధిత ఎస్బీఐ బ్యాంకు వారికి లేదా సీఎంపీఎఫ్ వారికి అందజేయాల్సివుంటుందని తెలిపారు.




# అవినీతితో ఆగమవుతున్న ఆసిఫాబాద్ ప్రాంతం

### ఇక్కడి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని

### అందిన కాడికి సహజ సంపదను కొల్లగొడుతున్న వైనం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 31 ప్రజా జ్యోతి** కొమురం భీం జిల్లా అడవులు అందమైన జలపాతాలు అభివృద్ధికి కావలసిన సహజ సంపదతో కూడిన జిల్లా అభివృద్ధిలో మాత్రం అమడ దూరం ఇక్కడి స్థానిక జిల్లా అధికారులు అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు ప్రభుత్వానికి సరైన సమయంలో సరిగ్గా అందించకపోవడం ఇందుకు గల ప్రధాన కారణంగా భావించాల్సిన పరిస్థితి ఆసిఫాబాద్ ప్రాంతం అనగానే అధికారులకు పనిష్మెంట్ ప్రాంతంగా మారిన వైనం అధికారులను ఈ ప్రాంతానికి అభివృద్ధి చేసే అధికారులను నియమించకుండా అక్రమ అవినీతికి పాల్పడ్డ అధికారులను పంపిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలే అవినీతి అక్రమాలకు అలవాటు పడ్డ అధికారుల్లో మార్పు లేకపోవడం అందిన కాడికి దోచుకుంటూ దోచుపెట్టడమే వీరి పనిగా మారేన అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు రాజకీయ నాయకులకు బతాసు పలికే అధికారులను ఏరి కోరి మరి జిల్లాకు రప్పిస్తున్నరన్న సందేహం లేదంటున్న స్థానికులు జిల్లాలో ఓ పక్క జిల్లా ఉన్నతాధికారి పక్కనుండే ఉద్యోగి అక్రమ మైనింగ్ లకు అండగా నిలుస్తూ అప్పనంగా దొ చేస్తున్న జిల్లా అధికారుల మౌనం వెనుక మతలబ్ ఏమిటి అధికారులు అందిన కాడికి కమిషల్లా కు కక్కుర్తి కి అలవాటు పడ్డారన్న అనుమానాలు లేకపోలేదు అంటున్నా స్థానికులు ప్రభుత్వం తక్షణమే అవినీతికి పాల్పడ్డ అధికారులపై చట్టపర చర్యలు తీసుకుంటూ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయాలని కోరిన స్థానికులు

# అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష , ఎం ఎల్ సి దండే విఠల్, కొమురయ్య, అభినవ్, శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావ్, గడ్డం వినోద్, రామారావ్ పటే ల్, జీసీసీ చైర్మన్ కొట్నాక్ తిరు పతి, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్, ఆసిఫాబాద్ అడిషనల్ కలెక్టర్,సంబంధిత ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థా యి సమావేశంలో వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వానాకాలం పంట ల సన్నద్ధత పై అదిలాబాద్ జి ల్లాకు సంబందించిన పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా వివరిం చారు. ఇంచార్జి మంత్రి సీతక్క ఆయా జిల్లాలకు సంబంధించి న జిల్లా కలెక్టర్ లు పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా వి వరించిన అంశాల పై మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్ర జలకు చేరువయ్యేలా కృషి చే యాలని, ఇంటి ఆడ బిడ్డలా జి ల్లాకు సేవ చేస్తానని ఆన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చే యాలని, మార్కవుట్ ఇవ్వని చోట సోమవారం నుండి అన్ని చోట్ల మార్కవుట్ ఇవ్వాలని ఆదేశించారు. అలాగే పివిటిజి లలో అదనంగా 12000 మం జూరు అయ్యాయని, ఇంద్రవె ల్లి అమరవీరుల కుటుంబాల లో ఇంకా ఎవరినైనా మిస్సైతే వారిని గుర్తించాలని ఆన్నారు. ఈ సారి వానాకాలం సీజన్ 15 రోజుల ముందే ప్రారంభమైంద ని అందుకు తగ్గట్టుగా ప్రణాళిక లు రూపొందించాలని అన్నా రు. నకిలీ విత్తనాలు జిల్లాలో ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్య లు చేపట్టాలని, ఈ విషయం లో ఏమాత్రం ఉపేక్షించేది లేద న్నారు.జిల్లాకు సరిపడ విత్తనా లను అందుబాటులో ఉంచాల ని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ముందస్తు అన్ని జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించారు.భూ భారతి లో చేపడుతున్న రెవె న్యూ సదస్సులు జూన్ 3 నుం డి 20 వరకు అన్ని మండలా ల్లో నిర్వహించాలని ఆన్నారు.జూన్ 12 నుండి పాఠశాలలు పున:ప్రారంభంకానున్న సంద ర్భంగా పాఠశాలల ఆవరణలో, అన్ని గదులు శుభ్రం చేయాల ని, పాములు, తేళ్ళు, హానీ కర మైన కీటకాలు, తదితర ఏమీ ఉండకుండా పాఠశాలలు ప్రా రంభానికి మూడు రోజుల ముందు శుభ్రం చేయించాలని ఆన్నారు చిన్నారుల భవిష్య త్తు అంగన్వాడి టీచర్ల చేతుల్లో ఉందని, వారి ఆరోగ్యం పై ప్ర త్యేక దృష్టి సారించాలని, మ హిళా శిశు సంక్షేమ శాఖ ద్వా రా అందిస్తున్న పౌష్టికాహారం ప్రతీ చిన్నారులకు, గర్భిణీ, బా లింతలకు చెరువవ్వాలని, అ న్నారు.స్వయం సహాయక సం ఘాల ద్వారా మహిళలను కో టీశ్వరులు చేయాలని ప్రభుత్వ దృడ సంకల్పాన్ని నెరవేర్చే దిశ గా అన్ని రంగాల్లో మహిళల ను భాగస్వాములను చేసి జి ల్లాను రోల్ మోడల్ గా తీర్చిది ద్దాలని మంత్రి కోరారు.



# కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**బోథ్, మే 31 (ప్రజా జ్యోతి)** సోనాల మండల కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని కురుమ సంఘం సభ్యులు శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా కసరి చిన్న పోతన్న ఉపాధ్యక్షుడిగా బాలే దేవన్న ప్రధాన కార్యదర్శిగా రామాయి శంకర్ కోశాధికారులుగా దేవన్న దేవేందర్ కార్యదర్శిగా ఊరే సంతోష్ రామాయి సదానందం కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వీరికి కురుమ సంఘం సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఎలక్షన్ అడ్వైజర్ గా కటకం చంద్రకాంత్ బాబు కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సామూహిక హనుమన్ చాలీస పారాయణం

### నిత్యం ఆ రామాలయంలో

### మారు మోగుతున్న హనుమ చాలీసా

**బోథ్, మే 31 (ప్రజా జ్యోతి)** సోనాల గ్రామంలోని రామాలయంలో హిందూ ధర్మ జాగరణ మండలి వారి ఆధ్వర్యంలో గత సంవత్సరం శనివారం రోజున ప్రారంభించిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగుతోంది. ప్రతి శనివారం రాత్రి 7 గంటలకు సభ్యులతోపాటు భక్తులు, విద్యార్థులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొంటున్నారు. నేటి శనివారం నాటికి 76వారాలను పూర్తి చేసుకున్నట్లు సభ్యులు తెలిపారు. హనుమాన్ చాలీసా పారాయణం వలన భక్తిశ్రద్ధలు, ఏకాగ్రత ,ఆధ్యాత్మికత,క్రమశిక్షణ, మంచి భావాలు, ధైర్యం ,తేజస్సు మొదలైన గుణాలు పెంపొందుతాయని సభ్యులు పేర్కొన్నారు . ప్రతి వారం భగవద్గీత శ్లోకాల పఠనం కూడ చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు. వంద వారాల పాటు సామూహిక హనుమన్ చాలీసా పారాయణం కొనసాగుతుందని తెలిపారు.



# నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల నిరసన

**ఆదిలాబాద్ బ్యూరో మే 31, (ప్రజా జ్యోతి)** జూనియర్ లెక్చరర్స్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శనివారం ఆదిలాబాద్ ప్రభు త్వ బాలికల జూనియర్ కళా శాల లో నిర్వహిస్తున్న ఇంటర్మీ డియట్ మూల్యాంకన కేంద్రా నికి నల్ల బ్యాడ్జీలతో హాజరై నిరసన తెలిపారు. శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రభుత్వ జూని యర్ లెక్చరర్స్ నల్ల బ్యాడ్జీ ల తో శాంతియుతంగా నిరసన తెలిపారు. వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేసే విషయంలో తె లంగాణ రాష్ట్రంలోని డిడివో లకు ఇంటర్మీడియట్ వ్యవస్థ లోని కొందరు వ్యక్తులు తప్పు డు సమాచారం ఇచ్చి వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో అడ్డు కుంటున్నారని ఆందోళన వ్య క్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో డిడివో లు వార్షిక ఇంక్రి మెంట్ మంజూరు చేయగా కొం దరు జాప్యం చేస్తున్నారని వా రు పేర్కొన్నారు. ఉద్యోగ ని బంధన ప్రకారం సహజ సిద్ధం గా రావలసిన టువంటి వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయక పోతే న్యాయపోరాటం చేస్తామ ని వారు హెచ్చరించారు.



# బావిలో.. భల్లూకం

**బోథ్, మే 31 (ప్రజా జ్యోతి)** సోనాల మండలంలోని సాకేర గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో శనివారం ఎలుగుబంటి దారి తప్పి నీటి కోసం వచ్చి బావిలో పడ్డట్లుగా అటవీ క్షేత్ర అధికారి టీ ప్రణయ్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బావిలో పడ్డ ఎలుగుబంటి అరుపులు కేకలు విన్న సమీప పంట పొలాల రైతులు భావి వద్దకు వెళ్లి చూడగా అందులో ఎలుగుబంటి పడి ఉండటానికి గమనించి తమకు వెంటనే సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన అటవీ క్షేత్ర అధికారి ఎఫ్ ఆర్ వో ప్రణయ్ వెంటనే తన సిబ్బందిని అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి పంపించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలీసు ఫైర్ డిపార్ట్మెంటు శాఖలకు కూడా అప్రమత్తం చేసి సమాచారాన్ని అందించి ఆపరేషన్ రెస్కూ నిర్వహించి ఎలుగుబంటిని సురక్షితంగా బావిలో నుండి ఎటువంటి ప్రమాదం జరగకుండా బయటకు తీసినట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఎలుగుబంటిని తీసే క్రమంలో మంచానికి తాళ్లను కట్టి బావిలోకి దించి దానిద్వారా పైకి తీసుకొచ్చినట్లు చెప్పారు. అలాగే ఆపరేషన్ సమయంలో ప్రజల మద్దతు ఇతర శాఖల సమన్వయం సిబ్బంది శ్రమ సాహసం చాలా అభినందనీయమని తెలిపారు. అంతేకాకుండా అక్కడ స్థానిక ప్రజలు సురక్షితంగా ఎలుగుబంటిని తీయడంతో అటవీ శాఖ అధికారుల పనితనాన్ని కొని ఆడారు.

# సంస్థ ప్రగతిలో ఉద్యోగ సంఘాలు భాగస్వామ్యులు కావాలి

**సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్**

**రామకృష్ణాపూర్, మే 31, (ప్రజాజ్యోతి):** మారుతున్న మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా సింగరేణి సంస్థ బహుముఖ వ్యాపార విస్తరణ దిశగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తోందని, ఈ పరిస్థితుల్లో ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపుదలకు, గైర్హాజరు తగ్గింపునకు ఉద్యోగ సంఘాలు సహకరించాలని, సంస్థ ప్రగతిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ కోరారు. శనివారం కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుంచి ఆయన తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ చీఫ్ లైసెన్ ఆఫీసర్లు, ఏరియాలోని లైసెన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, బొగ్గు మార్కెట్లో సింగరేణి ఎదుర్కొంటున్న సవాళ్లు తదితర అంశాలను వివరించారు, సింగరేణి సంస్థ ముందుకు వెళ్లాలంటే కార్మిక సంఘాలు కూడా యాజమాన్యానికి పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా ఉత్పాదకత బాగా పెరగాల్సి ఉందని, ప్రతీ ఉద్యోగి ఎనిమిది గంటల షిఫ్ట్ సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తూ యంత్రాలను కూడా గరిష్టంగా వినియోగించాల్సి ఉందన్నారు. దేశంలోని ఇతర బొగ్గు సంస్థలతో పోల్చుకుంటే సింగరేణి బొగ్గు ధర ఎక్కువ ఉండటం వల్ల వినియోగదారులు క్రమంగా దూరం అవుతున్నారని కాబట్టి ఉత్పాదకత పెంపుదల ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పెంచాలని, రక్షణతో పని చేయాలని, ఇందుకు కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు తమ పరిధిలోని సభ్యులను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల నుంచి పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కంపెనీ చేపట్టబోయే విస్తరణ ప్రణాళికలు విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. కంపెనీ ప్రగతికి దోహదపడే పలు కీలక సూచనలను చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగేలా కార్మికులను చైతన్య పరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వారిని భాగస్వాములను చేయడంపై, కంపెనీ అభివృద్ధిపై వారి సూచనలను తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల చీఫ్ లైసెన్ ఆఫీసర్, జీఎం మణుగూరు దుర్గం రాంచందర్, ఎస్టీ ఉద్యోగుల చీఫ్ లైసెన్ ఆఫీసర్, జీఎం ఇల్లందు వీసం కృష్ణయ్య, బీసీ ఉద్యోగుల చీఫ్ లైసెన్ ఆఫీసర్, ఐటీ (హెచ్ఓడీ) హరి శంకర్, సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, ఈడీ సుభాని, జీఎం (సీపీపీ) మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్.వి రాజశేఖర్ రావు,కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, అన్ని ఏరియాల జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# అమాయకులను మోసం చేసే భూ రాక్షసులపై పంజా

**జిల్లాలో ఇప్పటివరకు 10 కేసు లు నమోదు, 9 మంది రిమాం డ్**

**ప్రజలను మోసగించి, బెదిరిం పులకు పాల్పడి, చట్టంలో ఉ న్న లొసుగులను వాడుకొని నే రాలకు పాల్పడుతున్న కొందరు వ్యక్తులు**

**ప్రజల ఫిర్యాదులతో సరికొత్త మోసాలు బయటకు వస్తున్న వైనం**

**మోసం చేసే ప్రతి ఒక్కరి పై చట్టప్రకారం కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 31, (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా అమాయక ప్రజలను మోసం చేస్తూ, వారి పట్ల బ్లాక్ మెయిలింగ్ లకు పా ల్పడుతూ, వారి వద్ద డబ్బులు వసూలు చేసే భూ బకాసురుల పట్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ కఠినంగా వ్యవ హరిస్తున్నారు. ఈ సందర్భంగా గత నెల రోజులలో ఆదిలాబా ద్ జిల్లా వ్యాప్తంగా అందిన ఫిర్యాదులలో 10 కి పైగా కేసు లు నమోదు కాగా 9 మందిని ఈరోజు వరకు రిమాండ్ కు తరలించి నట్టు తెలిపారు. ముఖ్యంగా అమాయక ప్రజల ను కొంతమంది డాక్యుమెంట్ రైటర్ల హస్తంతో మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని వారి పై చట్టపరంగా కఠిన చ ర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హె చ్చరించారు. ప్రజలను మోసం చేస్తూ ఎక్కువ కాలం ముసుగు లో బతకలేరని, ఫిర్యాదులు వ చ్చిన వెంటనే వారిపట్ల కఠినం గా వ్యవహరించవలసి వస్తుం దని జిల్లా ఎస్పీ హెచ్చరించా రు.

## ఈ సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నమోదైన కే సుల వివరాలు

ఈనెల 16 న ఆదిలాబాద్ ఒక టో పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణంలోని మున్సిపాలిటీ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా ప్రయత్నం చేసి న మహమ్మద్ అక్రమ్ అరెస్టు, సయ్యద్ షాబుద్దీన్ పై కేసు న మోదు. ఈనెల 22 న ఆదిలా బాద్ టు టౌన్ పరిధిలోని మ హాలక్ష్మి వాడలో బాధితుడు ఆరే సుదర్శన్ ఫిర్యాదుతో నకి లీ పత్రాలు సృష్టించి బాధితుని స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులో పవర్ నవనీత్, గండ్రత్ మహేందర్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్టు తెలిపారు. పడాల చేతన్ కు మార్ ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

గత మే 23 ఇంద్రవెల్లి మండ లంలో చట్టాలలో ఉన్న లొసు గుల ఆధారంగా నాన్ ట్రైబ్స్ లపై ఏజెన్సీలో ఇళ్లు నిర్మించా రనే నిజమైన కేసును వేసి వారి వద్ద నుండి డబ్బులను డిమాం డ్ చేసి తీసుకోవడం జరిగింద ని, బాధితుడు చెంపత రావు ఫిర్యాదుతో గవందే బిపిన్ కుమార్ ఏ విపిన్, మెస్రం ఆ నంద్ రావు లను అరెస్టు చేసి రిమాండ్కు పంపారు. మే 26 న ఇంద్రవెల్లి మండలంలో ఏజెన్సీ ఏరియాలో ఇల్లు నిర్మిస్తున్నా రనే ఫిర్యాదు చేసి, బాధితుని వద్ద నుండి ఐదు లక్షల డిమాం డ్ చేసి మూడు లక్షల తీసుకొ ని ఫిర్యాదు వెనక్కి తీసుకోకుం డా బ్లాక్ మెయిల్ కి పాల్పడిన కేసులో బాధితుడు మాణిక్చం ద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నైతం బాలు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింద ని తెలిపారు. గత మే 26న ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ పరిధిలో కొండూరు గంగాధర్ అనే వ్యక్తి ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన ప్లా టును, అక్కడ ఇంకా దస్తావే జులు కేటాయించి, ఇతరులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయిం చి తన పదవిని దుర్వినియో గం చేసిన కేసులో అరె-స్టు చే యడం జరిగిందని తెలిపారు.

ఈనెల 26న మావల పోలీస్ స్టేషన్ లో నకిలీ రిజిస్ట్రేషన్ ప త్రాలను సృష్టించి ఒకే స్థలాన్ని ఇద్దరు వ్యక్తులకు అమ్మి డబ్బు లు రిజిస్ట్రేషన్ చేసి మోసం చే సిన కేసులో బాధితుడు మల్లె పూల చంద్రశేఖర్ గౌడ్ ఫిర్యా దు మేరకు నిందితుడు సజ్జార పు లక్ష్మీనారాయణ ను అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.

ఈనెల 29న ఆదిలాబాద్ రూ రల్ మండలంలో కజ్జర్ల గ్రామ శివారులో 25 ఎకరాల స్థలాన్ని ఫేక్ డిపెండెంట్ సర్టిఫికెట్లను సృష్టించి కొట్టేసి రిజిస్ట్రేషన్ చే సుకున్న కేసులో తలమడుగు గ్రామ మాజీ సర్పంచ్ కరుణా కర్ రెడ్డిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో బాధితుల ఫిర్యాదు ల మేరకు అక్రమార్కుల ఆట లు కట్టడి చేయడం జరుగు తుందని, అక్రమ రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్లు, చట్టలలో ఉన్న లోసగులను వాడుకొని కేసులను నమోదు చేయడం వారిని బ్లాక్ మెయిల్ చేయ డం, చట్టాలను దుర్వినియోగం చేసుకోవడం, ప్రభుత్వ స్థలాల ను కబ్జా చేయడం, ఫేక్ డిపెం డెంట్ సర్టిఫికెట్లను సృష్టించి ఆ స్తులను కబ్జా చేయడం, నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేయ డం ఇలాంటి చర్యలకు పాల్ప డిన వారిపై జిల్లా పోలీసు యం త్రాంగం కఠిన చర్యలు తీసు కుంటుందని హెచ్చరించారు. కబ్జాదారుల పట్ల కఠినంగా వ్య వహరిస్తూ వారి పై కేసులు న మోదు చేస్తూ జైలు పాలు చే స్తుందని తెలిపారు. ప్రజలు అ న్ని పత్రాలను సరిచూసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవా లని హితవు పలికారు.

# ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం నిర్వహణ**

**జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంపు**

**పాల్గొన్న 15 మంది దంత వై ద్యులు**

**పొగాకు, గుట్కా, ఖైనీ, సిగరెట్ లాంటి టొబాకో ఉత్పత్తుల వ ల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువ**

**సిబ్బంది స్వీయ క్రమశిక్షణను కలిగి ఉండాలి**

**వైద్య పరీక్షలను చేయించుకు న్న 200 మంది సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు**



**ఆదిలాబాద్ బ్యూరో మే 31, (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ పిలుపునిచ్చారు. ప్రపంచ టొబాకో నిరోధక దినోత్సవ సం దర్భంగా శనివారం ఉదయం స్థానిక పోలీస్ హెడ్ కోటర్స్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆదిలాబాద్ శా ఖ ఆధ్వర్యంలో ఉచితంగా పో లీసు సిబ్బందికి,వారి కుటుంబ సభ్యులకు దంత వైద్య పరీక్షల ను నిర్వహించారు.



ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ టొబాకో వల్ల జీవితాలు నాశనం అవుతాయని తెలియ జేస్తూ, టొబాకో,వాటి ఉత్పత్తు ల వినియోగం వల్ల, సిగరెట్, గుట్కా, జర్దా వంటి ఉత్పత్తు లు వల్ల క్యాన్సర్, గుండెపోటు, శ్వాసకోశ వ్యాధులకు కారణ మవుతాయని అన్నారు. సి బ్బంది స్వీయ నియంత్రణ, క్రమశిక్షణను కలిగి ఉంటూ టొబాకో ఉత్పత్తులకు దూరం గా ఉండాలని పిలుపునిచ్చా రు. ఈ దంత వైద్య పరీక్షలు నందు జిల్లా లోని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆదిలా బాద్ ఆధ్వర్యంలో 15 మంది డాక్టర్ల బృందం ఉదయం ఏడు గంటల 15 నిమిషాల నుండి వైద్య పరీక్షలను 200 మంది సిబ్బందికి వారి కుటుంబ స భ్యులకు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు సూచించిన మందులను సి బ్బందికి ఉచితంగా అందజేశా రు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి వారం రిమ్స్ ఆసుపత్రి రెండు నుండి మూడు వ్యక్తుల నోటి క్యాన్సర్ సర్జరీలు జరుగుతా యనే విషయాన్ని ప్రజలు గమ నించాలని సూచించారు. యు వత ప్రజలు టొబాకో ఉత్పత్తు ల మోసపూరిత ప్రకటనలో, వి విధ రకాల ఫ్లేవర్లతో ప్రజలను ఆకర్షించే విధంగా ఉండే ఉత్ప త్తులను తయారు చేస్తూ ఉ న్నందున ప్రజలు మోసపోకుం డా జాగ్రత్తలు వహిస్తూ ఉత్ప త్తులను నిషేధించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐ లు బి సునీల్ కుమార్, సి హెచ్ కరుణాకర్ రావు, కె ఫణి దర్, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్ర శేఖర్, ఇండియన్ డెంటల్ అ సోసియేషన్ అధ్యక్షుడు, స భ్యులు డాక్టర్లు అధ్యక్షుడు డా జి. సాయిరామ్, ప్రధాన కార్య దర్శి డా. చిన్మయ్ వాజే, కోశా ధికారి డి. సంజీవ్, సభ్యులు డాక్టర్లు దీపికా, అమూల్య, భా వన, కావ్యనాయక్, ఆనంద్, సమియుద్దీన్, విశాల్ అడే, ని ఖిల్ రెడ్డి, ఈ. భర్గవ్ కృష్ణ, రా మకృష్ణ రెడ్డి, అరుణ్ బడవత్, రాహుల్ నాయక్, కిరణ్ పవా ర్డా, సంతోష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.